<u>విషయము నెం 44.</u>

<u>రి.క.నెం.ఎం.ఐ.జి./66/7/ఎంవిపి/డి1.</u>

విషయము :- నగరాభివృద్ధి సంస్థ - కేటాయింపులు - ఎం.ఐ.జి. స్థలము నెం. నెం.66/7 - మువ్వలవానిపాలెం లేఅవుట్‌లో శ్రీ ఎం.ఎమ్. ప్రభువు గారు అమ్ముకొనుటకు అనుమతి మంజూరు - గురించి.

---

శ్రీ ఎమ్. మధుసూధన రావు గారి పేర 1984వ సంవత్సరములో యం.ఐ.జి. స్థలము నెం.66/7 ను మువ్వలవానిపాలెం లేఅవుట్‌లో కేటాయించ బడినది. సదరు కేటాయింపు దారుడు స్థలము యొక్క తాత్కాలిక ఖరీదు చెల్లించి తన పేర రిజిష్ట్రేషను చేయించు కొని యున్నారు. కేటాయింపు దారుడు అప్పటికే సదరు స్థలములో గృహ నిర్మాణము చేసి యున్నారు.

శ్రీ ఎమ్.ఎమ్. ప్రభువు గారు వారి లేఖ తే/15-05-1987దిలో తెలియచేయునదేమనగా తన సహోదరిని వివాహము చేయవలసియున్నందునను, తన తల్లిదండ్రులకు తానే పెద్ద కుమారుడయినందు వలన వారు కూడా తనపై ఆధారపడియున్నారనియు మరియు తన పూర్వీకుల ఆస్తి లేవి లేనందునను తన యింటిని అమ్ముకొనుటకు అనుమతించవలసినదిగా కోరియున్నారు.

నగరాభివృద్ధి సంస్థ తీర్మానము నెంబరు 23, తే/12-04-1986దీ సంవత్సరములో యిల్లుగాని, స్థలముగాని అమ్ము కొను విషయమై ఈ క్రింది సూచనలు యిచ్చి యున్నారు.

1. పదవీ బాధ్యతలు విరమించి ఆస్తి ఏమియూ లేనివారు, తనపై ఆధార పడియున్న వారి వివాహ విషయము నందు గాని అదియుకాక యితర పేదయిన సరియైన విషయమైనను అధిక ధనము కావలసియున్న యెడల.
2. కుటుంబములోని వ్యక్తి ఊహించని కారణముచే పోగొట్టుకొనుచో వారికి వేరే విధమైన ఆదాయము లేనియెడల వారిపై ఆధార పడియున్న వారి నివాస విషయము నందుగాని వేరే సరైన విషయమై అధిక ధనము కావలసియున్న యెడల యిల్లుగాని, స్థలముగాని, అమ్ము కొనుటకు మంజూరు చేయవలసినదిగా తీర్మానము చేయబడినది.

ప్రస్తుతము సదరు స్థలము యొక్క ధర తుది నిర్ణయము కాలేదు. అయినను కేటాయింపుదారుడు తన సోదరియొక్క వివాహము జరిపించుటకు ఆ యింటిని అమ్ము కోరిక సరైనదిగా భావించడమైనది.

పై కారణముచే సదరు విషయము కేటాయింపుల విభాగము/నగరాభివృద్ధి సంస్థ సభా సమావేశము ముందుంచుతూ కేటాయింపుదారుని కోరికను ఈ యిల్లు కొను వ్యక్తి సదరు స్థలము యొక్క తుది ధర నిర్ణయించిన తరువాత నగరాభివృద్ధి సంస్థకు చెల్లించు షరతుపై ఆమోదము చేయవలసినదిగా కోరడమైనది.

44.

44 ఆమోదించడమైనది .

అధ్యక్షులు.